RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

13 అక్టోబర్ 2022

గురువారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :225

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే టాప్ ప్లేసులో తెలంగాణ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను పటిష్ఠంగా అమలు చేయడంతోపాటు సంస్కరణలను చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపినందుకు పలుశాఖలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్ అభినందించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నిబంధనల పటిష్టంగా అమలుకు కార్యాచరణ రూపొంచేందుకు బుధవారం బీఆర్‌కే భవన్‌లో పలుశాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వ్యాపార, వాణిజ్య ప్రోత్సహాకాలకు అనుకూల విధానాలు ఉండేలా ప్రస్తుతవ్యవస్థలో అవసరమైన మార్పులు తీసుకువస్తున్నట్లు ఈ సందర్భంగా సీఎస్ చెప్పారు. మెరుగై న సమాచార మార్పిడి, పారదర్శకతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, సంబంధిత శాఖలు తమ శాఖల పనితీరులో సామర్థ్యాన్ని పెంపొందించుకుని ప్రజలకు

వివరాలు 2లో..



## అన్ని విద్యా సంస్థల్లో బయో మెట్రిక్ హాజరు తప్పనిసరి

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని అన్ని ఉన్నత విద్యా సంస్థల్లో విద్యార్థులతో పాటు టీచర్లు, సిబ్బందికి బయో మెట్రిక్ హాజరును తప్పనిసరి చేసింది. ఈ మేరకు ఉన్నత విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించింది.

అయితే స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేసేందుకు, వారి హాజరు శాతాన్ని తెలుసుకునేందుకు బయోమెట్రిక్ హాజరు ఉపయోగపడుతుందన్నారు. ఇక టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది ఆయా విద్యా సంస్థల్లో ఎంత సమయం పని చేస్తున్నారు. వారి సెలవులు, ఇతరత్రా విషయాలకు కూడా బయో మెట్రిక్ హాజరు ఉపయోగపడుతుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# పాల్వాయి స్రవంతి రక్తం ధారపోసైనా అభివృద్ధి చేస్తది

- పాల్వాయి స్రవంతి తరపున ప్రచారంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి
- రాజగోపాల్ రెడ్డి ఊరు మునుగోడులోనే లేదని ఆరోపణ
- 22 వేల ఓట్లతో గెలిచి రూ.22 వేల కోట్లకు అమ్ముడుబోయారని కోమటిరెడ్డిపై విమర్శ




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో ఆయా రాజకీయ పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. బుధవారం మునుగోడులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి తరపున ప్రచారం చేపట్టిన టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి... బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు సంధించారు. మునుగోడులో రాజగోపాల్ రెడ్డి ఓటు హక్కే లేదన్న రేవంత్... అలాంటి రాజగోపాల్ రెడ్డి మునుగోడు ప్రజలను ఓటు ఎలా అడుగుతారని నిలదీశారు. అసలు రాజగోపాల్ రెడ్డి ఊరే మునుగోడులో లేదని కూడా రేవంత్ ఆరోపించారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మునుగోడులో పోటీ చేసిన రాజగోపాల్ రెడ్డి 22 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని రేవంత్ గుర్తు చేశారు. నాలుగేళ్లు తిరక్కుండానే రూ.22 వేల కోట్లకు రాజగోపాల్ రెడ్డి అమ్ముడుబోయారని ఆరోపించారు. 2009కి ముందు రాజగోపాల్ రెడ్డి ఎవరో కూడా జనాలకు తెలియదన్నారు. కాంగ్రెస్ పార్టీని ఖతం చేయాలని బొడ్డులో కత్తులు పెట్టుకుని తిరిగిన నేతలకు ఎమ్మెల్యే, ఎంపీ టికెట్లు ఇచ్చామని ఆయన అన్నారు. మునుగోడును తానే దత్తత తీసుకుంటానన్న రేవంత్... సోనియా, రాహుల్ గాంధీలను మునుగోడుకు తీసుకువస్తానని చెప్పారు.

## మునుగోడు బరిలో టీడీపీ..?



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ టీడీపీ తెలంగాణ రాష్ట్రంలోని మునుగోడు ఉప ఎన్నికల బరిలో అభ్యర్థిని నిలబెట్టనుంది. మునుగోడు టీడీపీ అభ్యర్థిగా జక్కలి ఐలయ్య యాదవ్ పేరు ఖరారయ్యే అవకాశముంది. అధికారికంగా ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అభ్యర్థి పేరును ప్రకటించనున్నారు. ఇప్పటికే ప్రధాన పార్టీలైన టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు తమ అభ్యర్థులను ప్రకటించగా.. కొంత మంది నామినేషన్లు కూడా వేయడం జరిగింది.

## రాష్ట్రంలో రాగల మూడు గంటల్లో భారీ వర్షాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాగల మూడు గంట ల్లో హైదరాబాద్ తో పాటు పలు జిల్లాలో తేలికపాటి నుంచి మో స్తారు వర్షాలు, ఉరు ములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతవరణ శాఖ వెల్లడించింది. ముఖ్యంగా మెదక్ ,కామారెడ్డి, సిద్దిపేట్, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ ,మేడ్చల్, వికారాబాద్

వివరాలు 2లో..

## ఢిల్లీలో సీఎం కేసీఆర్ రెండో రోజు పర్యటన



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ సీఎం కేసీఆర్ రెండో రోజు ఢిల్లీలో పర్యటన కొనసాగుతోంది. దీనిలో భాగంగా వసంత విహార్ లో బీఆర్ఎస్ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. దాదాపు 1200 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నాలుగు అంతస్తుల భవన నిర్మాణం కొనసాగుతోంది. కాగా, ఆరు నెలల్లో నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఇప్పటికే సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. జాతీయ పార్టీ బీఆర్ఎస్ ప్రకటించిన తర్వాత మొదటిసారిగా ఢిల్లీ వెళ్లిన కేసీఆర్ మరో రెండు రోజులపాటు అక్కడే ఉండే అవకాశముంది. ఈ క్రమంలో పలువురు జాతీయ నేతలతో ఆయన సమావేశమయ్యే అవకాశముంది. ప్రస్తుతం ఢిల్లీలోని ఓ అద్దె భవనంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

## ఏసీబీకి చిక్కిన గ్రేటర్ వరంగల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



వరంగల్ : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేస్తున్న ఓ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, బిల్ కలెక్టర్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. నిజాంపుర కాలనీకి చెందిన ఎస్ లవన్ కుమార్‌తో రూ. 15 వేలు లంచం తీసుకుంటుండగా, వారిద్దరిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తమ పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన నివాసాన్ని విభజించి, కొత్త ఇంటి నంబర్లను ఇవ్వాలని లవన్ కుమార్..

వివరాలు 2లో..

## సీఎస్ తో వీఆర్‌ఏల చర్చలు సఫలం

**80 రోజులుగా నిరాహార దీక్షలు చేసిన వీఆర్‌ఏలు**

**ఇటీవలే కేటీఆర్‌తో చర్చలు జరిపిన వీఆర్‌ఏల సంఘం**

**తాజాగా సీఎస్‌తో వీఆర్‌ఏల చర్చలు సఫలం**



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణలో 80 రోజులుగా సమ్మె చేస్తున్న విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ (వీఆర్‌ఏ)లు ఎట్టకేలకు సమ్మె విరమించారు. నేటీ నుంచి విధుల్లోకి వెళ్లనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌తో వీఆర్‌ఏల సంఘం ప్రతినిధులు భేటీ అయ్యారు. సమ్మె విరమణ దిశగా సీఎస్ చేసిన ప్రతిపాదనలకు వారు అంగీకరించారు. ఆ వెంటనే సమ్మె విరమిస్తున్నట్లు వీఆర్‌ఏలు ప్రకటించారు. తమ సమస్యల పరిష్కారం కోసం 80 రోజుల క్రితం నిరాహార దీక్షలకు దిగిన వీఆర్‌ఏలు...

వివరాలు 2లో..

## టీఆర్ఎస్ కు మునుగోడు ప్రజలు తగిన బుద్ధి చెప్తరు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా తోనే సీఎం కేసీ ఆర్ నిద్ర లేచారని మును గోడు ఉపఎన్నికల స్టీరింగ్ కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామి అన్నారు. ఓట్ల కోసం కొత్త పథకం పన్నారని తెలిపారు. ముఖ్య మంత్రి రాజ్యసభ సీట్లను అమ్ముకున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ పార్టీలో తెలంగాణ ఉద్యమకారులకు విలువ లేదన్నారు. డబ్బుతో కేసిఆర్ ని కలిస్తే

వివరాలు 2లో..

## రూ.903 కోట్ల ఇన్వెస్మెంట్ ఫ్రాడ్ బట్టబయలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రూ.903 కోట్ల మొబైల్ యాప్ ఇన్వెస్ట్మెంట్ మోసా నికి సంబంధించిన బండారాన్ని హైదరా బాద్ సైబర్ క్రైమ్ పోలీసులు బయటపెట్టారు. అధిక వడ్డీ ఆశచూపి ప్రజల నుంచి మొబైల్ యాప్స్ ద్వారా పెట్టుబడులు సేకరించి చీటింగ్ కు పాల్పడుతున్న ముఠా గుట్టును రట్టు చేశారు. ఈ కేసుకు సంబం ధించిన వివరాలను సీపీ సి.వి.ఆనంద్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఢిల్లీకి చెందిన నవ నీత్ కౌశిక్ తాను ఆర్బీఐ లైసెన్సులు పొందిన రంజన్ మనీ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, కేడీఎస్ అనే మనీ చేంజింగ్ ఎక్స్ఛేంజీల ద్వారా రూ.903 కోట్ల మనీ లాండరింగ్ కు పాల్పడినట్లు గుర్తించామన్నారు. రంజన్ మనీ కార్పొరేషన్ ద్వారా 7 నెలల్లోనే రూ.441 కోట్లను, కేడీఎస్ ద్వారా 38 రోజుల్లోనే రూ.462 కోట్లను

వివరాలు 2లో..

## నేడు వందే భారత్ నాలుగో రైలు ప్రారంభం



ఢిల్లీ నుంచి హిమాచల్ ప్రదేశ్ లోని అందౌరా రైల్వే స్టేషన్ మధ్య నడిచే నాలుగో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రధాని నరేంద్ర మోడీ గురువారం ప్రారంభించనున్నారు. దీనిని ఉనా స్టేషన్ నుంచి ప్రధాని మోడీ జెండా ఊపి ప్రారంభిస్తారు. ఈ రైలు

వివరాలు 2లో..

# సీఎస్ తో వీఆర్ఏల చర్చలు సఫలం

-మొదటి పేజి తరువాయి

తమ సమస్యలు పరిష్కారం అయితేనే సమ్మె విరమిస్తామని భీష్మించారు. ఈ క్రమంలో పలువురు వీఆర్ఏలు కూడా చనిపోయారు. అయినా కూడా వీఆర్ఏలు వెనక్కు తగ్గలేదు. ఇటీవలే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా వీఆర్ఏలతో మంత్రి కేటీఆర్ చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. నాడు వీఆర్ఏలు ప్రస్తావించిన ప్రధాన డిమాండ్లకు సూత్రప్రాయంగా కేటీఆర్ అంగీకారం తెలపగా...తాజాగా సీఎస్ ఆ డిమాండ్ల పరిష్కారానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతోనే వీఆర్ఏలు సమ్మె విరమించారు.

# ఏసీబీకి చిక్కిన గ్రేటర్ వరంగల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్

-మొదటి పేజి తరువాయి

కాశీబుగ్గ సర్కిల్ పరిధిలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా షేక్ రబ్బానీని సంప్రదించాడు. దీంతో షేక్ రబ్బానీ.. బిల్ కలెక్టర్ ముప్పిడి రంజిత్(ఔట్ సోర్సింగ్) ద్వారా రూ. 15 వేలు లంచం డిమాండ్ చేశాడు. ఈ క్రమంలో లవన్ కుమార్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. బుధవారం ఉదయం సృష్టి హాస్పిటల్ వద్ద రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, బిల్ కలెక్టర్ కలిసి లవన్ కుమార్ వద్ద లంచం తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం వారి కార్యాలయంతో పాటు నివాసాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.

# నేడు వందే భారత్ నాలుగో రైలు ప్రారంభం

-మొదటి పేజి తరువాయి

ఢిల్లీ-హిమాచల్ ప్రదేశ్ మధ్య నడుస్తుందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ రైలు ఉదయం 5.50 గంటలకు న్యూ ఢిల్లీ నుంచి బయలుదేరి... ఉదయం 11.05 గంటలకు అంబ్ అందౌరా స్టేషన్ కు చేరుకుంటుంది. మళ్లీ మధ్యాహ్నం అక్కడ నుంచి బయలుదేరి 6.25 గంటలకు న్యూ ఢిల్లీకి చేరుకోనుంది. బుధవారం మినహా వారానికి ఆరు రోజులు ఈ రైలు సేవలు అందుబాటులో ఉంటాయి. కాగా హిమాచల్‌ప్రదేశ్‌లలో ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయి.

మరోవైపు చెన్నై-మైసూరు మధ్య ఐదవ వందే భారత్ రైలును ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు రైల్వే మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు తెలిపారు. ప్రధాని మోడీ గత నెలలో మూడో వందే భారత్ రైలును ప్రారంభించారు. గాంధీ నగర్-ముంబై మార్గంలో ఈ రైలు నడుస్తోంది. అయితే ఇది ప్రమాదానికి గురికావడంతో పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. వెంటనే దీనికి రిపేర్ చేసి ట్రాక్ మీదకు తీసుకొచ్చారు. మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ఢిల్లీ-వారణాసిల మధ్య ప్రారంభించారు. రెండో వందే భారత్ రైలును ఢిల్లీ- శ్రీ వైష్ణోదేవి మాతా, కట్రా మధ్య ప్రారంభించారు.

# మునుగోడులో పార్టీల జోరు.. ప్రచార హోరు




ఎన్నికల ప్రచార హోరుతో మునుగోడు మార్మోగుతోంది. వివిధ పార్టీల నాయకుల తాకిడితో నియోజకవర్గం రాజకీయ సందడిని సంతరించుకుంది. బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు.

హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మునుగోడు ఉప ఎన్నిక స్టీరింగ్ కమిటీ చైర్మన్ వివేక్ వెంకటస్వామితో కలిసి ఆయన చౌటుప్పల్ మండలంలో ఇవాళ ప్రచారం చేశారు. తూప్రాన్ పేట నుంచి దుబ్బ తండా వరకు పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. చౌటుప్పల్ మండలం గుండ్లబావి, ధర్మోజీగూడెం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు బీజేపీలో చేరారు. రేపు మునుగోడు మండలంలో బీజేపీ లీడర్లు ప్రచారం చేయనున్నారు. లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి కూడా బీజేపీకి ఓటేయాలంటూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. గట్టుప్పల్ మండలంలో ఆమె ప్రచారం చేశారు.

**కాంగ్రెస్ ..**

కాంగ్రెస్ కూడా ఇంటింటి ప్రచారం చేస్తోంది. ఆపార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి తరఫున రెండ్రోజులుగా నియోజకవర్గంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తున్నారు . రాజగోపాల్ రెడ్డికి అసలు ఓటు అడిగే హక్కు లేదని రేవంత్ అంటున్నారు. స్రవంతికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఇవాళ నాంపల్లి మండలంలో రేవంత్ ప్రచారం చేశారు.

**టీఆర్ఎస్..**

మునుగోడు టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రేపు నామినేషన్ వేయనున్నారు. ఈ కార్యక్రమానికి టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నారు. బంగారిగడ్డ నుంచి చండూరు వరకు భారీ ర్యాలీకి టీఆర్ఎస్ ప్లాన్ చేసింది. ఇప్పటికే ప్రచారంలో ఉన్న మంత్రులు.. అటు ప్రచారంతో పాటు ఇటు జనసమీకరణపై ఫోకస్ చేశారు. పార్టీ కార్యకర్తలతో పాటు వాళ్ల కుటుంబ సభ్యులు కూడా ర్యాలీలో పాల్గొనేలా గులాబీ లీడర్లు ప్లాన్ చేస్తున్నారు. ఇవాళ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓట్లు అడిగారు.

**బీఎస్పీ..**

మునుగోడు బీఎస్పీ అభ్యర్థిగా అందోజు శంకరాచారి నామినేషన్ దాఖలు చేశారు. చండూరు తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. నామినేషన్ పత్రాన్ని అందోజు శంకరా చారి.. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అటు మునుగోడులో ప్రచారాన్ని బీఎస్పీ ముమ్మురం చేసింది. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తో పాటు పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు.

**నామినేషన్లు..**

మునుగోడు బై పోల్ కు నామినేషన్ల దాఖలు ప్రక్రియ కొనసాగుతోంది. తెలంగాణ జనసమితి తరఫున పల్లె వినయ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. అనుచరులతో కలిసి రిటర్నింగ్ ఆఫీసర్ ను కలిసి నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈనెల 14న నామినేషన్ల దాఖలుకు గడువు ముగియనుంది. 15న నామినేషన్లు పరిశీలించనున్నారు. నవంబర్ 3న పోలింగ్..6న కౌంటింగ్ చేయనున్నారు. మరో రెండ్రోజుల్లో నామినేషన్ల పర్వం ముగియనుండటంతో రేపు, ఎల్లుండి భారీగా నామినేషన్లు దాఖలయ్యే అవకాశం కనిపిస్తోంది.

# రూ.903 కోట్ల ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ బట్టబయలు

-మొదటి పేజి తరువాయి

డాలర్లుగా మార్చి విదేశాలకు పంపారని దర్యాప్తులో వెల్లడైందని పేర్కొన్నారు. ఈ రెండు మనీ చేంజింగ్ ఎక్స్ఛేంజీలు ఫెమా యాక్ట్ నిబంధనలు ఉల్లంఘించాయని తెలిపారు.

**ముగ్గురు సూత్రధారుల్లో ఇద్దరు చైనాలో..**

ఈ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ కు సంబంధించిన ముఠాను నడిపిస్తున్న ముగ్గురు సూత్రధారుల్లో ఇద్దరు చైనాలో ఉన్నారని సీవీ ఆనంద్ చెప్పారు. మరో సూత్రధారి తైవాన్ కు చెందిన చూ చున్ యు ముంబైలో ఉండగా అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. ఢిల్లీలో ఉండే సాహిల్, సన్ని.. దుబాయ్ లో ఉండే వరుణ్ అరోరా, భూపేశ్ అరోరా ద్వారా ఇండియాలో జరిగే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ వ్యవహారాలను చూ చున్ యు పర్యవేక్షించే వాడని గుర్తించారు. ఈ కేసులో ఇద్దరు చైనీస్ తో పాటు మొత్తం 10 మంది అరెస్టు చేశామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా మొత్తం రూ.10వేల కోట్లకుపైగా ఇన్వెట్మెంట్ ఫ్రాడ్ జరిగి ఉండొచ్చని అంచనా వేశారు.

**కంబోడియా కేంద్రంగా స్కాం**

కంబోడియా కేంద్రంగా ఈ స్కాం నడుస్తోందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. " అధిక వడ్డీ ఆశతో మొబైల్ యాప్స్ ద్వారా ప్రజలు పెట్టే పెట్టుబడి మొత్తాన్ని 38 వర్చువల్ అకౌంట్ల ద్వారా మనీ చేంజింగ్ ఎక్స్ఛేంజీలకు పంపేవారు. అక్కడ వాటిని డాలర్లుగా మార్చి విదేశాల్లోని అకౌంట్లకు పంపేవారు. హైదరాబాద్ కు చెందిన ముగ్గురు ఇక్కడ రెండు వర్చువల్ అకౌంట్స్ ఓపెన్ చేసి చైనీస్ కి హెల్ప్ చేస్తున్నారు" అని సీవీ ఆనంద్ తెలిపారు. విభాగాలను కూడా ఈ కేసులో ఇన్వాల్వ్ చేసి మరింత డీప్ గా విచారణ చేస్తామన్నారు.

**ఆ ఫిర్యాదుతో వెలుగులోకి..**

తార్నాకకు చెందిన ఒక వ్యక్తి అధిక వడ్డీ ఆశతో గూగుల్ ప్లే స్టోర్ లోని లాక్సమ్ అనే యాప్ ద్వారా రూ.1.16 లక్షలను ఇన్వెస్ట్ చేశాడు. కొన్ని రోజుల తర్వాత ఆ యాప్ నిర్వాహకుల నుంచి స్పందన రాలేదు. దీంతో అతడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేయగా ఆ డబ్బులు జమ అయిన అకౌంట్ 'జింద్రై టెక్నాలజీ' అనే కంపెనీ పేరు మీద ఉన్నట్లు తేలింది. దీనితో లింక్ అయి ఉన్న వీరేందర్ సింగ్ అనే వ్యక్తిని పుణెలో పోలీసులు అరెస్టు చేశారు. అతన్ని విచారిస్తే తాను జాక్, జాకెన్ పి అనే ఇద్దరు చైనీయులు చెప్పినట్టుగా ఇండియాలో పనిచేస్తున్నానని ఒప్పుకున్నాడు.

# టీఆర్ఎస్ కు మునుగోడు ప్రజలు తగిన బుద్ధి చెప్తరు

-మొదటి పేజి తరువాయి

వాళ్లకు పార్టీలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. మిషన్ భగీరథ పేరుతో వేల కోట్లు దోపిడీకి పాల్పడిన ముఖ్యమంత్రి.. పాత వాటర్ ట్యాంక్ లకు కలర్ వేసి తానే అపర భగీరథుడని చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వడం లేదు**

మునుగోడు నియోజకవర్గం లో మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వడం లేదని వివేక్ వెంకట స్వామి ఆరోపించారు. ఎన్నికల్లో ఓట్లకోసం వరదల్లో నష్టపోయిన బాధితులకు ఒక్కొక్కరికి రూ.10,000 ఇస్తానని ఇచ్చిన హామీ ఇప్పటి వరకు నెరవేర్చలేదన్నారు. దుబ్బాక, హుజురాబాద్ లో ఉప ఎన్నికలు అయిపోయాక అక్కడి ప్రజలను కనీసం పట్టించుకోలేదన్నారు. చర్లగూడెం, డిండి భూ నిర్వాసితులకు పరిహారం అందకపోవడంతో స్థానికులు ఇంకా ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు కి బడ్జెట్ లో నిధులు కేటాయించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని మండిపడ్డారు.

**నిరుద్యోగ భృతి ఇవ్వాల్సిందే**

తుగ్లక్ సీఎం కేసీఆర్ రాత్రికి ఏదో ఆలోచిస్తారు.... ఉదయం ఒకలా ఉంటారని వివేక్ వెంకటస్వామి అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి 8 ఏండ్లు అవుతున్నా ఇప్పటి వరకు నిరుద్యోగ భృతి అమలుకాకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.లిక్కర్ స్కామ్ లో అరెస్ట్ అయిన అభిషేక్ రావు ఎమ్మెల్సీ కవితకి బినామీ అని ఆరోపించారు. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గినా తెలంగాణలో మాత్రం టీఆర్ఎస్ ప్రభుత్వం తగ్గించడం లేదన్నారు. ప్రజలపై భారం వేసి కేంద్రం పై ఆరోపణలు చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

సొంత డబ్బుతో మునుగోడును రాజగోపాల్ రెడ్డి అభివృద్ధి చేసిన్రు టీఆర్ఎస్ కు

మునుగోడు ప్రజలు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధమయ్యారని వివేక్ వెంకటస్వామి చెప్పారు. ఓట్లకోసం వచ్చే కేసీఆర్ ను ఇంటికి సాగనంపడం ఖాయమన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత డబ్బుతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన విషయం ప్రజలకు తెలుసు అన్నారు. మంత్రి %ఖు=% అభద్రతతో మాట్లాడుతున్నారన్నారు. ధరణి పోర్టల్ తీసుకువచ్చి రూ.18 లక్షల కోట్ల స్కామ్ చేశారని..దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.

# మునుగోడు ఉప ఎన్నికలో బీఎస్పీ అభ్యర్థి- నామినేషన్ వేసేందుకు భారీ కాన్వాయ్



బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి అందోజు శంకరాచారి మునుగోడు ఉప ఎన్నికలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. కాగా నామినేషన్ వేసే ముందు హైదరాబాద్ వచ్చిన శంకరాచారి అమర వీరుల స్థూపానికి నివాళి అర్పించి మునుగోడు బయలుదేరారు. మునుగోడులో నామినేషన్ వేసేందుకు బయలుదేరిన ఆయన%శా% తన వెంట భారీ కాన్వాయ్‌ను తీసుకెళ్లారు. ఈ కాన్వాయ్‌కు ముందు బీఎస్పీ గుర్తులతో అలంకరించిన కారుపై అంతెత్తున ఉన్న ఏనుగు గుర్తును నిలబెట్టించి మరీ ముందుకు సాగారు. మునుగోడులో 75 శాతం మంది బీసీ ఓటర్లే ఉన్నారని, అయితే ప్రధాన పార్టీలన్నీ అగ్ర వర్ణాలకు చెందిన వారికే టికెట్లు ఇస్తున్నాయని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించిన సంగతి తెలిసిందే. అయితే తాము మాత్రం మెజారిటీ ఓటర్లు ఉన్న బీసీలకే టికెట్ ఇస్తున్నట్లు ప్రకటించిన ప్రవీణ్%శా% మునుగోడు ఉప ఎన్నికల అభ్యర్థిగా అందోజు శంకరాచారిని ఎంపిక చేశారు. ప్రధాన పార్టీలకు ఏమాత్రం తగ్గని రీతిలో బీఎస్పీ తన ప్రచారాన్ని హోరెత్తిస్తోంది.

# కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్న దేశవ్యాప్త రైతులు : రామగుండం ఎమ్మెల్యే



రామగుండం : ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో రైతుల కోసం చేపడుతున్న కార్యక్రమాలను చూసి దేశ రైతాంగం కేసీఆర్ పరిపాలన కోసం ఎదురుచూస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామంలో రూ. 15 లక్షల డి.ఎం.ఎఫ్.టీ నిధులతో నిర్మిస్తున్న పుట్నూరు మార్కెట్ కమిటీ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయం దండుగన్న నాటి పాలకుల వ్యవహారాన్ని తప్పని నిరూపిస్తూ వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న రైతు సంక్షేమ పథకాలు యావత్ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రైతులను రాజులుగా మార్చాలనే సంకల్పంతో ఉచితంగా ఇరవై నాలుగు గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా, సకాలంలో ఎరువుల పంపిణీ, సాగునీరు అందించి రైతుల ముఖాల్లో ఆనందం నింపుతున్నారని ప్రశంసించారు.

# రాష్ట్రంలో రాగల మూడు గంటల్లో భారీ వర్షాలు

-మొదటి పేజి తరువాయి

నాగర్ కర్నూల్, మహబూబ్నగర్, కామారెడ్డి, సిరిసిల్ల, గద్వాల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. హైదరాబాద్ లో మళ్లీ వర్షం దంచికొడుతోంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్ పేట, పంజాగుట్ట, హైటెక్ సిటీ, యూసఫ్ గూడ, షేక్ పేట్, గచ్చిబౌలి, ఆర్ సిపురం, రాజేంద్రనగర్, బండ్లగూడ, గోల్కొండ, నార్సింగి, పుప్పాలగూడ, మైలార్ దేవుల పల్లి, మణికొండ, గండిపేట, షాద్ నగర్ ప్రాంతాల్లో భారీ వర్షం పడుతోంది. దీంతో రోడ్లపై వరద నీరు చేరింది. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.

# 365 బ్రాంచ్ లతో కస్టమర్లకు సేవలు: కెనరా బ్యాంక్ సీజీఎం కేహెచ్ పట్నాయక్

హైదరాబాద్: రాష్ట్రంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి కెనరా బ్యాంక్ చేయూతనిస్తోందని కెనరా బ్యాంక్ తెలంగాణ రాష్ట్ర సీజీఎం కేహెచ్ పట్నాయక్ అన్నారు. లక్డికాపుల్ లోని ఓ హోటల్ లో కెనరా బ్యాంక్ హైటెక్ అగ్రి ఫైనాన్స్ బ్రాంచ్ కస్టమర్ మీట్ ను నిర్వహించారు. 30 ఏళ్లుగా కెనరా బ్యాంక్ తో ఉన్న అనుబంధాన్ని కస్టమర్లు పంచుకొని... వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సీజీఎం కేహెచ్ పట్నాయక్ పౌల్ట్రీ రంగానికి చెందిన కస్టమర్లతో సమావేశమై ... కెనరా బ్యాంక్ అందిస్తున్న స్కీంలను వివరించారు. దేశంలో మూడవ అతిపెద్ద బ్యాంక్ గా తాము కస్టమర్లకు సేవలు అందిస్తున్నామని సీజీఎం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 365 బ్రాంచులతో... 88 వేల 300 కోట్లు బిజినెస్ చేస్తున్నామని తెలిపారు. ఏ బ్యాంక్ లో లేని విధంగా 666 రోజుల ఫిక్స్ డిపాజిట్ స్కీంతో సీనియర్ సిటిజన్స్ కు 7.5 శాతం, సాధారణ కస్టమర్లకు 7 శాతం అత్యధిక వడ్డీతో సేవలను అందిస్తున్నామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే టాప్ ప్లేసులో తెలంగాణ

-మొదటి పేజి తరువాయి

మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈఓడీబీ సంస్కరణల అమలుకు ఈ నెలాఖరు వరకు గడువు ఉన్నందున, ఫలితాల ఆధారంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. దాదాపు 540 సంస్కరణలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్ట్ పార్టీ,24 వ జాతీయ





- మహాసభలను జయప్రదం చేయండి
- 25 కుటుంబాలు సి.పి.ఐ పార్టీ లో చేరిక

భారత కమ్యూనిస్ట్ పార్టీ హయత్ నగర్ మండల సమితి కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి సుమారు 25 కుటుంబాలు పార్టీ లో చేరిక సి.పి.ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సి.పి.ఐ. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవింద్రాచారిగారు నూతనంగా పార్టీ లో చేరుతున్న వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 97" సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన కమ్యూనిస్ట్ పార్టీ భారత స్వాతంత్ర్య సమరం తో పాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసి దొరల గడీలకు వ్యతిరేకంగా రజాకార్ల ను ఏదురొడ్డి పోరాడి దున్నే వాడికే భూమిని వేలాది ఎకరాల భూములను పచ్చిన పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ అని బడుగు బలహీన పిడిత, కార్మిక,కర్షక నిరుద్యోగ విద్యార్థి సమస్యలపై పోరాటాలను కోనసాగిస్తూ అనేక ప్రజాఅమోదయోగ్యమైన పోరాటాలను చేసి చట్టాలను సాధించి అమలుపరిపించిన పార్టి అని గూడు లేని నిరుపేదలకు భూపోరాటాల ద్వారా ఇండ్లును ఇప్పించిన ఘనత కమ్యూనిస్ట్ పార్టీదని రానున్న రోజుల్లో నిత్యావసర వస్తువుల ధరల పేరుగుదల పైన కార్మిక చట్టాలను ఉల్లంఘన పైన కర్షక గిట్టుబాటు ధర లపైన నిరుద్యోగ యువత ఉద్యోగ విద్యావకాశాల పైన మిలుటేంటు ఉద్యమాలను నిర్మిస్తామన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ మిద నమ్మకంతో పార్టీ లో చేరిన సభ్యులందరికీ విప్లవాది కృతజ్ఞతలు తెలిపారు. ఈనేల 14 న విజయవాడ లో జరిగే 24 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు ఈకార్యక్రమంలో మండల సహయ కార్యదర్శి సక్రు,మహిళా సమాఖ్య అధ్యక్షకార్యదర్శులు సుభద్ర,సరిత, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు,సోమన్న,భవన నిర్మాణ కార్మిక సంఘం అడ్డా మండల కమిటీ నాగేష్,శ్రీను, క్రీష్ణ, రామచంద్రం తొపాటు రజిత.తో పాటు పార్టీ లో చేరిన సభ్యులు సురేష్, సుశీల,మమత తో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## గౌడ సంఘం సొసైటీ అధ్యక్షునిగా చిత్తలూరి సతీష్



సూర్యాపేట జిల్లా మద్దిరాల గ్రామ గౌడ్ సంఘం అధ్యక్షులు గా చిత్తలూరు సతీష్ ను గౌడ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది ఆయన మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద గౌడ్, చామకూరి నాగరాజు సారకొల్ల గౌడ్ బొలగాని రమేష్ కుల పెద్దలు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి రూ,1,50,000 వేలు విరాళం



మండల పరిధిలోని కుర్నవల్లిలో రామాలయ నిర్మాణానికి అన్నం సత్యనారాయణ రెడ్డి బుధవారం రూ,1,50,000 వేలు విరాళంగా అందజేశారు,పురాతన రామాలయాన్ని పునర్నిర్మించేందుకు పనులు ప్రారంభించారు గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి 1,50,000 రూపాయలు అందజేసి తన భక్తిని చాటుకున్నారు,ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయన ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రెడ్డి కర్నాటి వెంకట కోటి సత్యనారాయణ రెడ్డి,ఐలూరు శ్రీనివాసరెడ్డి, అన్నం కోటారెడ్డి,శాకం రెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు దళితబంధు వర్తింపజేయాలని ఎమ్మెల్యే సండ్రాకు వినతి.



జర న్లిస్టులుగా విధులు నిర్వహిస్తున్న వారికి దళిత బంధు వర్తింపజేయా లని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యకు దళిత జర్నలిస్టులు వినతిపత్రం అందించారు.బుధవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో జరిగిన పార్టీ సమావేశానికి ఎమ్మెల్యే సండ్ర హాజరయ్యారు.ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న వారికి దళితబంధు వర్తింపజేయాలని వినతిలో పేర్కొన్నారు.స్పందించిన ఎమ్మెల్యే సండ్ర ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క ఓటరును కలిసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయానికి కృషి చేయాలి



- ఈటెల రాజేందర్
- కళ్ళెం నవ జీవన్ రెడ్డి

బుధవారం రోజు మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి నివాసంలో డివిజన్ లోని ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ లో నివాసం ఉంటున్న మునుగోడు నియోజకవర్గం ఓటర్లను గుర్తించి బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయానికి దోహద పడాలని, అదే విధంగా ప్రతి కార్యకర్త కూడా సైనికుడిగా ఈ 15 రోజులు మునుగోడులో బీజేపీ గెలుపు కోసం శ్రమించాలని సూచించారు. ప్రతి ఒక్క ఓటరును కలిసి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయానికి కృషి చేయాలని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభినందనలు వెల్లువ



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామితమైన పీర్జదిగుడా నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దర్గా దయాకర్ రెడ్డికి అభినందనలు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ 4 వ డివిజన్ నాయకులు యసారం మహేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్గా దయాకర్ రెడ్డి తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించి ఎంతో మంది నాయకులను తయారు చేశారు అని నా లాంటి యువ నాయకులకు ఆదర్శంగా ఉన్నారు అని తెలియచేశారు పేదలకు నిరంతరం సేవలు అందిస్తూ పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజా సేవలో ఉన్న వారిని పార్టీ అధిష్టానం గుర్తించి గ్రంథాలయ చైర్మన్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు వారు భవిష్యత్ లో ఉన్నంత పదవులు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో 5 వ డివిజన్ నాయకులు దేశగోని శ్రీనివాస్ గౌడ్ పార్టీ ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి చెరుకు మహేష్ గౌడ్ మేడోజు రామాచారి వి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## రాత్రి సమయంలో భారీ అక్రమ మట్టి తరలింపు

- గురునానక్ గ్రూప్ ఆఫ్ ఇన్సిట్యూషన్ నుంచి రాత్రులలో భారీ అక్రమ మట్టి దందా
- అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్నారని గతంలో మైనింగ్ అధికారులు జరిమాన విధించిన తీరు మారని వైనం
- జోరుగా మట్టి అమ్మకాలలో లక్షలు గడుస్తున్న కళాశాల యజమాన్యం

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో గురునానక్ గ్రూప్ ఆఫ్ఇన్సిట్యూషన్ లో అక్రమ మైనింగ్ దందా జోరుగా సాగుతుంది. రాత్రి అనక పగలు అనక మట్టిని తరలిస్తు కళాశాల యజమాన్యం మట్టి మాఫియాకు తెరలేపింది. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమ తవ్వకాలు జరుపుతూ సెల్లార్ లు తీస్తు మట్టి మాఫియా కొనసాగిస్తున్నారు. మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మట్టిని కళాశాల నుండి తరలిస్తూ రాత్రి సమయాలలో అక్రమ దందా చేస్తున్నాడని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కళాశాల యజమాన్యం మట్టి మాఫియా కొనసాగిస్తున్నఆ వ్యక్తి కలిసి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కళాశాలలో అనుమతులు లేకుండా భారీ సెలార్ లు తీస్తున్నారని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధికారులే గుసగుసలాడుతున్నారు.ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కమిషనర్ యుసూఫ్ కళాశాల యజమాన్యానికి సంబందింత అనుమతి పత్రాలను పంపించాలని కళాశాల యజమాన్యానికి నోటీసులు ఇచ్చిన పంపిస్తామని కాలయాపన చేస్తూ అధికారుల ఆదేశాలు సైతంభేఖాతరు చేస్తున్నట్లు తెలిసింది. అయిన మున్సిపాలిటీ అధికారులు ఆ కళాశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇప్పటికైన కళాశాలలో జరుగుతున్న అక్రమమట్టి తవ్వకాలను, అక్రమ నిర్మాణాలను నిలిపి వేయాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు.

## మండల పరిషత్ నిధులతో సైడ్ కాలువ నిర్మాణం.

- ప్రారంభించిన ,కో- ఆప్షన్ ఎండి రహీం



గూడూరు మండల లోని మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి. రహీం పాషా మండల పరిషత్ నిధులతో గూడూరు (చంద్రుగుడెం) 2వ వార్డు పరిధిలో లో చేపడుతున్న 107 మీటర్ల సైడ్ కాలువ నిర్మాణం పనులకు అజీమా కిరాణం నుండి నబీసాబ్ ఇంటి వరకు ఈరోజు కోప్షన్ ఎండి.రహీం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.అధ్యక్షులు మాట్లాడుతూ టీ ఆర్ ఎస్ ప్రభుత్వ పథకాలు మెర్గుగ్గా ప్రజలకు అందుబాటులో ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మరియు గూడూరు గ్రామ పార్టి నాయకులు,యూత్ నాయకులు,వార్డు మెంబర్లు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మునుగోడు ప్రచారంలో పాల్గొన్న నాయకులు



మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండలం మహ్మదాబాద్ గ్రాములో తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కొరకై ఇంటింటి ప్రచారం చేసున్నా సూర్యాపేట జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఏ రజాక్, మరియు గోరెంట్ల ఎంపీటీసీ శీరంశెట్టి వెంకన్న, టిఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రెసిడెంట్ దగ్గుల వినోద్, గ్రామ తెరాస నాయకులు చైతు యాదవ్, నవీన్, సిపిఐ మాజీ సర్పంచ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## త్యనారాయణ పురం గ్రామంలో విషాదఛాయలు!

- నూతన భవనం నిర్మిస్తూ కరెంట్ షాక్ తో 45 ఏళ్ళ వ్యక్తి మృతి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి . ఆ గ్రామములోని షేక్ .సైదులు నూతన భవన నిర్మాణం చేపడతు నీళ్ళ సరఫరా కోసం పక్కనే ఉనా ఇంటి వారిని సహాయం కోరగా మా బావి దగ్గరనుంచి నీళ్ళు తీసుకొని వేళవచ్చు అని బదులివగ దానికి సైదులు ఆ బావి వద్దకు మోటార్ సహాయంతో నీళ్ళు తీసుకొని వెళ్లడానికి ప్రయతిన్స్తుండగ ప్రమదషవతూ మోటార్ లోపంవలన కరెంట్ షాక్ కు గురియై అపస్మారక స్థితిలోకి చేరుకోగా అక్కడే ఉన్న ఆ ఇంటి వారు భవన నిర్మాణ కూలీల సహాయంతో హాస్పిటల్ కు తరలించే లోపు మృత్యువాతకు గురి అయ్యాడు. ఈవర్తాతో ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. వెంటనే పోలీసు అధికారులు ఘటన స్థలికి చేరుకొని విచారణ మొదలుపెట్టారు.

## దేశ రాజకీయాల్లో కేసీఆర్ ఒక సంచలనం సృష్టించనున్నారు

- ప్రభుత్వ చీప్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



ముఖ్యమంత్రి కేసీఆర్ సుపరిపాలనలో అన్ని వర్గాల సంక్షేమంతో పాటు మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతు...టిఆర్ఎస్ ప్రభుత్వంతో అన్ని రంగాల ప్రజల జీవితాల్లో వెలుగులు నిండినాయ్,దేశ చరిత్రలోనే దళిత సంక్షేమం కోసం పాటుపడ్డ ఏకైక నాయకుడు కేసీఆర్ మాత్రమే,దళిత బంధు పథకం ఒక చరిత్ర సృష్టిస్తుంది.దేశ రాజకీయాల్లో కేసీఆర్ ఒక సంచలనం సృష్టించనున్నారు, కపట ప్రేమ, దొంగ నాటకాలను మునుగోడు ప్రజలు విశ్వసించరన్న నమ్మకం ఉంది.మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టే నాయకులు మనకు అవసరం లేదు,కేసీఆర్ కు అండగా ఉండాల్సిన బాధ్యత మనందరిది,మునుగోడు గెలుపును కేసీఆర్ కు బహుమానంగా ఇద్దాం అన్నారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన డిప్యూటీ మేయర్, అయ్యప్ప స్వామి భక్తులు



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలో శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం పునర్నిర్మాణ కార్యక్రమానికి కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి (గురు స్వామి),డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , కార్పొరేటర్ రాఘవేంద్ర రావు, తదితరులు కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ కాలనీ పెద్దలు ఏ వి రావు, ఇంద్ర కుమార్, హరి,సుధాకర్, ఉంగరాల శ్రీనివాస్, కొల్ల రాజేష్ , రామకుమార్, సునీల్, రాజశేఖర్,అయ్యప్ప స్వామి భక్తులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ యాత్ర విజయవంతం కావాలి.

**బీజేపీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు**



భారతీయ జనతా పార్టీ మునుగోడు అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గెలుపును కోరుతూ చౌటుప్పల్ గ్రామానికి చెందిన యాదగిరి, చౌటుప్పల్ నుంచి అన్నవరం వరకు చేపట్టిన సైకిల్ యాత్ర బుధవారం తల్లాడకు చేరుకుంది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు స్వాగతం పలికి.రాజగోపాల్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ చేపట్టిన సైకిల్ యాత్ర ఎటువంటి విఘ్నాలు లేకుండా విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు నాయకులు వాడవల్లి నాగేశ్వరరావు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లిలో " ఉలవచారు " రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కే.పి.వివేకానంద గౌడ్.స్థానిక కౌన్సిలర్ క్రిష్ణవేణి-వినోద్ కుమార్.



నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజయ్ అపార్ట్మెంట్స్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన " ఉలవచారు " రెస్టారెంట్ ను బుధవారం నాడు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించండి కూన శ్రీనివాస్ గౌడ్



మునుగోడు ఉపఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు గ్రామంలో బీజేపీ అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి తరపున బీజేపీ నేత, చిన్న కొండూరు గ్రామ ఇంచార్జ్ కూన శ్రీనివాస్ గౌడ్ సాయంత్రం గ్రామంలోని స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టి, రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు.

# గ్రూప్ వన్ పరీక్షలకు సర్వం సిద్ధం

- ఉదయం 8.30 గంటల నుండే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతి
- 10.15 గంటల తరువాత పరీక్షా కేంద్రం ప్రధాన గేటుకు తాళం
- మెటల్ డిటెక్టర్ ద్వారా నిశిత పరిశీలన
- పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులు విజయం సాధించాలని శు భాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ డాక్టర్ వినీత్



భద్రాద్రి కొత్తగూడెం: గ్రూప్ వన్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తగు జాగ్రత్తలతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణపై బుధవారం కలెక్టర్ చాంబర్ నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థులు చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని చెప్పారు. ముందుగా చేరుకోకపోవడం వల్ల పరీక్షా కేంద్రాలు తెలియక బయాందోళనకు గురయ్యే అవకాశం ఉందని, తద్వారా పరీక్ష వ్రాయుటకు ప్రశాంత తగ్గిపోతుందని చెప్పారు. ఉదయం 8.30 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని ఉదయం 10.15 తరువాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని చెప్పారు. 10.15 గంటల తరువాత పరీక్షా కేంద్రం ప్రధాన గేటుకు తాళం వేయడం జరుగుతుందని చెప్పారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థులు రవాణా చేయుటలో జాప్యం జరిగే అవకాశం ఉన్నందున ఒక రోజుముందుగానే చేరుకుని వారి పరీక్షా కేంద్రాలను పరిశీలన చేసుకుని సిద్ధంగా ఉండాలని చెప్పారు. అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల సమాచారం, సలహాలు, సూచనలు కొరకు కలెక్టరేట్లో 08744-241950 ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవాలని చెప్పారు. ఎంతో కష్టపడి కలలు సాకారం చేసుకునేందుకు అవకాశం వచ్చిందని, సకాలంలో చేరుకోకపోతే పడిన కష్టం మొత్తం వృధా అవుతుంది కాబట్టి అభ్యర్థులు 8.30 కే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. బయోమెట్రిక్ హాజరు తీసుకున్న తరువాతనే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని చెప్పారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదేని ఒరిజనల్ గుర్తింపు కార్డును వెంటతెచ్చుకోవాలని చెప్పారు. బ్లూ లేదా బ్లాక్ బాల్పాయింట్ పెన్నుతో మాత్రమే ఓయంఆర్ షీట్లో బబుల్స్ చేయాలని చెప్పారు. ఓయంఆర్ షీట్లో వైట్నర్, రబ్బరు, బ్లేడ్ తో రబ్ చేయొద్దని, అలా చేస్తే టిఎస్ పిఎస్సి అనర్హులుగా ప్రకటిస్తారని ఆయన పేర్కొన్నారు. షూస్తో వచ్చే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని, చెప్పులు వేసుకుని రావాలని ఆయన సూచించారు. 16వ తేదీన అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా కొత్తగూడెం బస్టాండ్ నందు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సెల్ ఫోన్లు, డిజిటల్ గాడ్జెట్లు, వాచీలు పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని చెప్పారు. అంగవైకల్యం కలిగిన అభ్యర్థులకు సులభతరం కొరకు మొదటి భవనంలోనే పరీక్ష రాసేందుకు అనుమతిచ్చినట్లు చెప్పారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ పరీక్షకు అభ్యర్థులు టిఎస్పిఎస్సి జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని చెప్పారు. పరీక్షా కేంద్రంలో నిషేధిత వస్తువులతో దొరికితే భవిష్యత్తులో ఎటువంటి పోటీపరీక్షలు వ్రాయకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని చెప్పారు. జిల్లాలో 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, అన్ని పరీక్షా కేంద్రాలు సిసి టివి పర్యవేక్షణలో ఉన్నట్లు చెప్పారు. పరీక్షా కేంద్రంలో జిరిగే అంశాలను రాష్ట్ర, జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్రూములతో పాటు ఛీఫ్ సూపరిండెంట్ నిశిత పరిశీలనలో జరుగుతుందని చెప్పారు. అభ్యర్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీసెస్కు, మాస్ కాపీయింగ్కు పాల్పడకుండా పరీక్ష వ్రాయాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. జిల్లాలో 8851 మంది అభ్యర్థులు గ్రూప్ వన్ పరీక్ష వ్రాసేందుకు ఏర్పాట్లు చేసి అన్ని రూములను సిసి టివిల పర్యవేక్షణలో ఉంచినట్లు చెప్పారు. ఇప్పటి వరకు 5600 మంది అభ్యర్థులు హాల్టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకున్నారని, మిగిలిన అభ్యర్థులు తక్షణమే తమ హాల్టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకుని పరీక్షా కేంద్రాలను పరిశీలన చేసుకోవాలని చెప్పారు. డౌన్లోడు చేసుకున్న హాల్ టికెట్ అభ్యర్థుల ఫోటోలు సక్రమంగా లేనట్లయితే మూడు పాస్పోర్టు సైజు ఫోటోలపై గెజిటెడ్ అధికారితో సంతకం చేపించుకుని పరీక్షా కేంద్రంలో ఇన్విజిలేటర్లుకు అందచేయాలని చెప్పారు. పరీక్ష వ్రాసేందుకు ద్యుయలెస్కు ఏర్పాటు చేశామని, పరీక్షప్యాడులను అనుమతించరని చెప్పారు. పురుషులను, మహిళలను తనిఖీ చేసేందుకు ప్రత్యేక రూములు ఏర్పాటుతో పాటు మెటల్ డిటెక్టర్ ద్వారా నిశిత పరిశీలన చేస్తారని, అభ్యర్థులు టిఎస్పిఎస్సి సూచించిన అంశాలను తు.చ. తప్పక పాటించాలని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఛీఫ్ సూపరింటెండెంట్, లైజన్, అసిస్టెంట్ లైజన్ అధికారులు, ఇన్విజిలేటర్లులతో పాటు రెవిన్యూ అధికారులు, 12 మంది జిల్లా అధికారులతో ఫ్లైయింగ్ టీములు ఏర్పాటు చేశామని, 11 మంది యంపిడిఓలు, ఒక యంపిఓతో అసిస్టెంట్ ఫ్లైయింగ్ స్క్వాడ్ విధులు కేటాయించినట్లు చెప్పారు. 23 మంది నాయబ్ తహసిల్దారులు అసిస్టెంట్ లైజనింగ్ అధికారుల విధులు నిర్వహించనున్నట్లు చెప్పారు. 23 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లుతో పాటు 381 మంది ఇన్విజిలేటర్లు విధులు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలోకి విధులు నిర్వహించు సిబ్బందికి కూడా సెల్ఫోన్లుతో వెళ్లడానికి అనుమతి లేదని చెప్పారు. ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ అన్ని పరీక్షా కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని చెప్పారు. 100 మీటర్లు దూరం వరకు అభ్యర్థులను తప్ప ఎవరికీ అనుమతి ఉండదని చెప్పారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్సు సెంటర్లు మూసి వేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రశ్నాపత్రాలను పటిష్ట పోలీస్ కస్టడీలో బద్రపరిచినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలను తీసుకెళ్లడానికి 8 రూట్లుగా విభజించి ప్రత్యేక ఎస్కార్ట్ పోలీస్ వావహనంలో తరలించనున్నట్లు చెప్పారు. అభ్యర్థులు ప్రశాంతవాతావరణంలో పరీక్ష వ్రాసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ డాక్టర్ వినీత్ విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీ అశోకచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# సి సి రోడ్డు పనులు ప్రారంభించిన జడ్పీటీసీ



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని నాగ్వర్ గ్రామంలో సి సి రోడ్డు నిర్మాణ పనులు మండల జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్ చేతుల మీదుగా గా ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధి కొరకు నారాయణఖేడ్ బహిరంగ సభ లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామానికి 20లక్షల రూపాయలు మంజూరు చేసిన నిధులతో భూమిపూజ చేసి బుధవారం పనులు ప్రారంభించారు. అనంతరం జడ్పిటిసి మల్లికార్జున్ పటేల్ మరియు ఆత్మ కమిటీ చైర్మన్ చేవెళ్ల విట్టల్ మాట్లాడుతూ. స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఎంతో కృషి చేసి ముఖ్యమంత్రి నిధుల నుండి రాయికోడ్ మండలానికి ఆరు కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరు చేయడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే నాగ్వర్ గ్రామంలో 20 లక్షల ఎస్ డిఎఫ్ నిధులను మంజూరు చేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లికార్జున పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ చేవెళ్ల విట్టల్, మండల తెరాస అధ్యక్షుడు బస్వరాజ్ పటేల్, మండల కో ఆప్షన్ నెంబర్ ఆబేదఅలీ,గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాండు, గ్రామ సర్పంచ్ కళావతి పాండు, ఉప సర్పంచ్ రాజు, మండల యువ నాయకుడు ప్రశాంత్ పాటిల్, పంచాయతీ కార్యదర్శి రాజేందర్, గ్రామ వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం నూతన అటవీ సంరక్షణ నియమాలను ఉపసంహరించుకోవాలి

**అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్)**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కారు కొండ గ్రామంలో అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్)మండల కమిటీ అధ్వర్యంలో బుధవారం ఏజెన్సీ జనరల్ బాడీ బయ్యారం మాజీ జెడ్పీటీసీ పూనెం భిక్షం అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీలో ఏఐకెఎమ్ఎస్ జిల్లా అధ్యక్షులు పెనక వెంకన్న .ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం నూతన అటవీ సంరక్షణ పేరుతో తెచ్చిన చట్టాలు ఆదివాసీ గిరిజన గిరిజనేతర పేదల హక్కులకు భంగం కలిగించే విధంగా ఉన్నాయి . తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం అధికారానికొచ్చిన దగ్గరనుండి ఒక్క ఆదివాసీకి గుంట భూమికి కూడా పట్టా ఇవ్వలేదు ఆదివాసీలకు ఇస్తామని చెప్పి.నా మూడెకరాల భూమిని కూడా ఇవ్వలేదు . పైగా హరిత హారం పేరుతో పోడు భూముల నుండి ఆదివాసీలను గెంటివేయడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్ర స్థానంలో ఉందన్నారు. పోడు భూముల నుండి ఆదివాసీలను వెళ్లగొట్టే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా కమిటీ అధ్వర్యంలో ది .29-10-022నపాకాల కొత్తగూడ మండల కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ జనరల్ బాడీలో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి తోకల వెంకన్న .బానోతు హెూలీ రామ చంద్రుల మురళి.డబ్బా వెంకటనర్సుచందూ వీరన్న .వటం బిక్షం .పొడుగు వెంకన్న తుర్షం వెంకన్న .ప డి గభద్రయ్య. రామ్మూర్తి .పరసిక వెంకన్న ఏసుదాసు ఈ సం చంద్రకళ.చి 0త లక్ష్మీ .ప డీగ అనూ సూర్య పొడుగు వెంకటనర్సమ్మ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు .

## టీఆర్ఎస్ గెలుపుతో దేశ రాజకీయాల్లో పెనుమార్పు

- రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా





మునుగోడులో ప్రభాకర్రెడ్డి గెలుపుతో దేశ రాజకీయాల్లో పెను మార్పు రానున్నదని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. బుధవారం మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా చండూరు మండలంలో ఆర్యవైశ్య సంఘం ముఖ్య నాయకులు, కార్యకర్త లను కలిసి సమన్వయ, సమీక్షా సమావేశం నిర్వ హించారు. అనంతరం చండూరు మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు,ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలంటే టీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. మునుగోడు నియోజ కవర్గ పరిధిలోని ఆర్యవైశ్యులు ప్రభాకర్రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం చండూరు మండల అధ్యక్షుడు తెలుకుంట్ల చంద్రశేఖర్ గుప్త, నాయకులు తెలుకుంట్ల జీనయ్య గుప్తా, సముద్రాల వెంకటేశ్ గుప్త, కర్నాటి శ్రీనివాస్ గుప్తా, తాడి శెట్టి గంగాధర గుప్తా, వెంకన్న గుప్తా, సంతోష్ గుప్తా, రాజశేఖర్ గుప్తా, శ్రీధర్ గుప్తా, రాజు గుప్తా పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా కార్పోరేటర్

బుధవారం రోజున 12వ డివిజన్ దేశాయిపేట ఎన్ పి ఆర్ నగర్. కాలనీ లో ఎండీ సర్వర్, అనారోగ్యంతో మృతి చెందారు తన కార్యకర్తలతో విషయం తెలుసుకుని కార్పొరేటర్ కావటీ కవిత రాజు యాదవ్ , వారి కుటుంబానికి 25 కేజీల రైస్ బ్యాక్ పంపడం జరిగింది స్థానిక కమిటీ సభ్యులకు అందజేశారు..

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com